www.sakshieducation.com

# సాంఘీక శాస్త్రం నమూనా ప్రశ్న పత్రం – III

## పేపర్ – I

## పార్ట్ ఎ & బి

**X class**

సమయం: **2:45** గం॥లు గరిష్ఠ మార్కులు: 40

సాధారణ సూచనలు:

(I) ఈ ప్రశ్నాపత్రంలో మూడు **(i, ii, & iii)** సెక్షన్‌లున్నాయి.

(II) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(III) సెక్షన్ **–iii** లో అంతర్గత వెసలుబాటు కలదు.

(IV) మీ కివ్వబడిన 2.45 ని॥ సమయంలో 15ని॥ సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కెటాయించబడింది.

### పార్ట్ – A (Max. Marks: 35)

విభాగం – **I** **7 × 1 = 7**

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 1 మార్కు

(III) సమాధానము 1 లేదా 2 వాక్యాలలో వ్రాయుము

1 భారతదేశపు దీవులు ఎలా ఏర్పడ్డాయి

2. ఆదాయంతో పాటు ప్రజలు కోరుకునే అంశాలేమిటి?

3. అంతిమ వస్తువులని వేటిని అంటారు.

4. ప్రభుత్వాలు వ్యాపార అవరోధాలు ఎందుకు కల్పిస్తాయి?

5. ప్రపంచ దేశాలను వర్గీకరించడానికి ఉపయోగపడే ప్రామాణికాలు పేర్కొనుము

క్రింది పట్టికను పరిశీలించి 6 మరియు 7 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

| రంగం | నివాస ప్రాంతం | | లింగం | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 67 | 9 | 44 | 63 | 49 |
| పరిశ్రమల రంగం | 16 | 31 | 26 | 20 | 24 |
| సేవల రంగం | 17 | 60 | 30 | 17 | 24 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

www.sakshieducation.com

www.sakshieducation.com

6. పట్టణ ప్రాంతలో ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగమేది?
7. వ్యవసాయరంగంలో ఎక్కువ మంది స్త్రీలు ఉపాధి పొందడానికి గల కారణమేమిటి?

విభాగం – **II** **6 × 2 = 12**

**సూచనలు:**

(**I**) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(**II**) ప్రతి ప్రశ్నకు 2 మార్కు

(**III**) సమాధానము 4 లేదా 5 వాక్యాలలో వ్రాయుము

8 క్రింది పేరాను చదివి అర్థం చేసుకొండి.


ప్రపంచీకరణ ప్రయోజనాలు సమానంగా పంపిణీకాలేదు. సంపన్న వినియోగదారులకు, నైపుణ్యం, విద్య, అపార సంపద ఉన్న ఉత్పత్తిదారులకు అది ప్రయోజనకరంగా ఉంది. సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న కొన్ని సేవలు విస్తరించాయి. ఇంకొకవైపున వేలాది మంది చిన్న ఉత్పత్తి దారులకు కార్మికులకు వాళ్ళ ఉపాధికి, హక్కులకు భంగం కలుగుతోంది.

దీనిని నీవు సమర్థిస్తావా? నీ అభిప్రాయం తెలుపుము

9. ప్రస్తుత కాలంలో అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు కల్పించవలసిన సౌకర్యాలేవి?
10. మన రాష్ట్రంలో స్త్రీ అక్షరాస్యత రేటును పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను వివరింపుము
11. పట్టణ జనాభా పెరగటానికి గల కారణాలను
12. క్రింది పేరాను చదివి వాఖ్యానించండి.

వ్యవస్థీకృత రంగంలోని కార్మికుల ఉద్యోగాలు పోవటం కూడా సాధారణంగా చూస్తూ ఉంటాము. ఫలితంగా వీళ్ళుకూడా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత రంగంలో పనిచేయాల్సి వస్తుంది. అంటే మరింత పని అవసరంతోపాటు అ వ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ మద్దతు అవసరం.

13. క్రింది పటాన్ని పరిశీలించి క్రింద యివ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము




ఎ. జనవరి మాసంలో ఏఏ రాష్ట్రాలు సరాసరి 20C° ఉష్ణోగ్రతను పొందుతున్నాయి?

బి. జనవరి నెలలో హిమాచల్ ప్రదేశ్ సగటు ఉష్ణోగ్రత ఎంత?

www.sakshieducation.com

## విభాగం – III

**4 × 4 = 16**

**సూచనలు:**

(**I**) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(**II**) ప్రతి ప్రశ్నకు 4 మార్కు

(**III**) సమాధానము 8 లేదా 10 వాక్యాలలో వ్రాయుము

(**IV**) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసలు బాటు కలదు. ఏదేని ఒక దానిని ఎన్నుకొని సమాధానము వ్రాయుము.

14. భారతదేశంలో ఆహారధాన్యాలు అందుబాటులో ఉండటానికి ప్రజలకు చౌకధరల దుకాణాలు ఎంతో ముఖ్యమైనవి. సమర్థింపుము.

లేదా


రోడ్లు, నదులు మరియు ఉద్యానవనాల లాగానే అంతర్గాజలం ప్రజలందరి ఉమ్మడి వరుసగా పరిగణించాలి. అందరికి చెందే ప్రజా ఆస్తిగా భావించాలి. అంతర్భూజలాన్ని నియంత్రించటానికి చట్టాల యొక్క అవసరాన్ని తెలపండి.

15. భారతదేశంపై శీతోష్ణస్థితి యొక్క మార్పు ప్రభావాన్ని వివరించండి.

లేదా

విదేశీ వాణిజ్యం మరియు విదేశీ పెట్టుబడుల విధానాల సరళీకరణ, ప్రపంచీకరణకు ఎలా దోహదం చేసింది.

16. క్రింది పై చార్టును పరిశీలించి భూ పంపిణీలో గల అసమానత్వంపై ఒక పేరాగ్రాఫ్ వ్రాయండి.




క్రింది పట్టికను విశ్లేషించి వలసలపై ఒక పేరాగ్రాఫ్‌ను వ్రాయుము.

www.sakshieducation.com

www.sakshieducation.com

వివిధ కారణాల వల్ల వలసవెళ్ళిన వారి వివరాలు (కోట్లలో)

| కారణం | పురుషులు | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|
| ఉపాధి | 3.90 కో | 0.74 కో | 4.64కో |
| వ్యాపారం | 0.32 కో | 0.11 కో | 0.43కో |
| విద్య | 0.48 కో | 0.32 కో | 0.80కో |
| వివాహం | 0.60 కో | 21.79 కో | 22.39కో |
| కుటుంబాలతో కలిసి వెళ్ళిన వారు | 3.15 కో | 3.83 కో | 6.98కో |

జనగణన 2011 సౌజన్యంలో

17. క్రింది ప్రాంతాలను మీ కివ్వబడిన భారతదేశం పటంలో గుర్తించండి

ఎ. 1. ముబయి 2. కోరమాండలో తీరం
3. భారతదేశపు దక్షిణాగ్రం 4. సిమ్లా

(లేదా)

బి. 1. భారతదేశపు గొప్ప ఎడారి 2. మహానది 3. కర్కటరేఖ 4. దోడబెట్ట శిఖరం

www.sakshieducation.com

www.sakshieducation.com

## పార్ట్ – B

సమయం: 30 ని మార్కులు: 05

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

(III) ప్రతి ప్రశ్నకు నాలు **(A, B, C & D)** సమాధానాలు ఇవ్వబడినాయి సరియైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో వ్రాయుము

1. ఖనిజ వనరులు సమృద్ధిగా గల పీఠభూమి. ( )
   1. దక్కన్ 2. మాల్వా 3. బుందేల్ ఖండ్ 4. చోటానాగపూర్
2. GDP దీనిని తెలియ చేస్తుంది. ( )
   1. అన్ని అంతిమ వస్తు, సేవల మార్కెట్ విలువ
   2. అన్ని మధ్యంతర వస్తువుల మార్కెట్ విలువ
   3. అన్ని వస్తుసేవల మార్కెట్ విలువ
   4. వ్యవసాయోత్పత్తుల మార్కెట్ విలువ మాత్రమే
3. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంకు ఉపయోగించే కొలమానం ( )
   1. జాతీయాదాయం 2. తలసరి ఆదాయం
   3. అక్షరాస్యత రేటు 4.ఆయు:ప్రమాణం
4. తప్పు వాక్యాన్ని కనుగొనండి. ( )
   1. భారతదేశ శీతోష్ణస్థితి ఋతుపవనాలచే ప్రభావిత మవుతుంది.
   2. భారతదేశంలో అధిక వర్షపాతం నైఋతి ఋతు పవనాల వల్లనే సంభవిస్తుంది.
   3. తమిళనాడు తీరం అత్యధిక వర్షపాతం నైఋతి ఋతుపవనాల వల్లనే సంభవిస్తుంది.
   4. కోరమాండల్ తీరంలో అధిక వర్షపాతం తుఫాను వల్ల సంభవిస్తుంది.
5. క్రింది పంటలు ఎక్కువ నీటిని వినియోగించుకుంటాయి. ( )
   1. జొన్న, సజ్జ 2. పత్తి, వేరుశనగ 3. గోధుమ, పొగాకు 4. వరి, చెఱుకు
6. పని చేసేవారి వయస్సు ( )
   1. 15 – 30 సం॥లు 2. 15 – 40 సం॥లు
   3. 15 – 50 సం॥లు 4. 15 – 59 సం॥లు
7. క్రింది వాటిలో సహజవనరు ( )
   1. నేల 2. ట్రాక్టరు 3. రసాయన ఎరువులు 4. విద్యుత్తు

www.sakshieducation.com

8. బహుళ జాతి కంపెనీ అనగా ( )

1. ఒక దేశంలో బహుళ వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థ
2. ఒకటి కన్న ఎక్కువ దేశాలలో ఉత్పత్తి ప్రక్రియను నిర్వహిస్తుంది.
3. వాణిజ్య అవరోధాలను నియంత్రిస్తుంది.
4. వివిధ రకాల కార్లను ఉత్పత్తి చేస్తుంది.

9. ఆహార భద్రతకు కావలసినవి ( )

1. ఆహార ధాన్యాల లభ్యత 2. ఆహార ధాన్యాల ధరలస్థాయిలో పెరుగుదల
3. ఆహార అందుబాటు 4. 1 మరియు 3

10. చిప్కో ఉద్యమం ఇక్కడ ప్రారంభమైనది ( )

1. గుజరాత్ 2. జమ్ము మరియు కాశ్మీర్ 3. సిక్కిం 4. ఉత్తరాఖండ్

www.sakshieducation.com